# ఇండియన్ జాగ్రఫీ

## జాగ్రఫీ

★ **జనపనారను గోల్డెన్ ఫైబర్ ఆఫ్ ఇండియా అని పిలుస్తారు.**

★ **నర్మదా, తపతి నదుల మధ్య ఉండే ప్రాంతాన్ని సాత్పురా ప్రాంతం అంటారు.**

★ **అత్యంత నాణ్యమైన బొగ్గు ఆంత్రసైట్ రకానికి చెందింది.**

★ **కోయంబత్తూర్ నగరాన్ని మాంచెస్టర్ ఆఫ్ సౌత్ ఇండియా అని పిలుస్తారు.**

**1.** కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) చైనాతో అధిక సరిహద్దు ఉన్న రాష్ట్రం - జమ్మూ - కశ్మీర్

బి) భూటాన్‌తో అధిక సరిహద్దు ఉన్న రాష్ట్రం - అసోం

సి) పాకిస్థాన్‌తో అధిక సరిహద్దు ఉన్న రాష్ట్రం - రాజస్థాన్

డి) నేపాల్‌తో అధిక సరిహద్దు ఉన్న రాష్ట్రం - బిహార్

**2.** కింది వాటిని జతపరచండి.

| విభాగం -I | విభాగం -II |
|---|---|
| a) ఆరావళి పర్వతాలు | i) తూర్పు కనుమలు |
| b) నీలగిరి పర్వతాలు | ii) ఖాందేశ్ పర్వతాలు |
| c) మహేంద్రగిరి పర్వతాలు | iii) దొడబెట్ట |
| d) పశ్చిమ కనుమలు | iv) మాల్వా పీఠభూమి |

ఎ) a-i, b-iii, c-iv, d-ii బి) a-iii, b-iv, c-ii, d-i

సి) a-iv, b-iii, c-i, d-ii డి) a-iv, b-i, c-iii, d-ii

**3.** కింది ప్రవచనాల్లో ఏవి సరైనవి?

1) పప్పు ధాన్యాల ఉత్పత్తిలో మధ్యప్రదేశ్ ప్రథమ స్థానంలో ఉంది.

2) లోక్‌తక్ సరస్సు మేఘాలయలో ఉంది

ఎ) 1, 2 రెండూ సరైనవి బి) 2 సరైంది, 1 తప్పు

సి) 1 సరైంది, 2 తప్పు డి) 1, 2 రెండూ సరైనవి కావు

**4.** సముద్రపు నీటి లవణీయతలో మార్పులకు కారణం ఏమిటి?

1) వర్షపాతం 2) సముద్రపు నీరు ఆవిరికావడం 3) సముద్రంలోకి నదులు కలవడం

ఎ) 1, 3 బి) 1, 2, 3 సి) 2, 3 డి) 1, 2

**5.** కింది రాష్ట్రాలను తీర రేఖ పొడవు ఆధారంగా అవరోహణ క్రమంలో అమర్చండి.

1) మహారాష్ట్ర 2) తమిళనాడు 3) పశ్చిమ్ బంగ 4) ఒడిశా

ఎ) 1, 2, 3, 4 బి) 2, 3, 1, 4 సి) 2, 1, 3, 4 డి) 2, 1, 4 3

**6.** భారత ప్రామాణిక రేఖాంశం 82 1/2° తూర్పు రేఖాంశం వెంబడి మనదేశంలో ఉత్తర్ ప్రదేశ్ నుంచి ఆంధ్రప్రదేశ్ వరకు ప్రయాణిస్తే ఏ ప్రాంతాన్ని సందర్శించలేం?

ఎ) చంబల్ నది బి) రాయ్‌పూర్ సి) సోన్ నది డి) ఇంద్రావతి

**7.** ఉత్తర ధ్రువంపై ఎల్లప్పుడూ కాంతి ఉండేది ఎప్పుడు?

ఎ) సెప్టెంబరు 23 నుంచి మార్చి 21 బి) మార్చి 21 నుంచి సెప్టెంబరు 23

సి) జూన్ 21 నుంచి డిసెంబరు 22 డి) జూన్ 21 మాత్రమే

8. భూమి ఏ రోజున సూర్యుడికి అత్యంత సమీపంలో ఉంటుంది?
ఎ) జనవరి 3 బి) జులై 4 సి) జూన్ 21 డి) డిసెంబరు 22

9. స్వర్ణ చతుర్భుజి నిర్మాణంలో దిల్లీ-కోల్‌కతా భుజం పొడవు ఎంత?
ఎ) 5846 కి.మీ. బి) 1453 కి.మీ. సి) 1290 కి.మీ. డి) 1684 కి.మీ.

10. బందీపూర్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రం ఎక్కడ ఉంది?
ఎ) కేరళ బి) తమిళనాడు సి) కర్ణాటక డి) అసోం

11. సర్‌క్రీక్ రేఖతో సరిహద్దున్న దేశాలు ఏవి?
ఎ) నార్వే-స్వీడన్ బి) మయన్మార్-థాయ్‌లాండ్
సి) భారత్-పాక్ డి) నేపాల్-చైనా

12. ఆంధ్రప్రదేశ్‌లో 'ఏనుగు మల్లమ్మ' కొండలు అని వేటిని అంటారు?
ఎ) నల్లమల కొండలు బి) హార్స్‌లీ కొండలు సి) శేషాచలం కొండలు డి) ఎర్రమల కొండలు

13. తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా ఏ నగరానికి నీటి సరఫరా చేస్తున్నారు?
ఎ) బెంగళూరు బి) కొచ్చిన్ సి) చెన్నై డి) ముంబయి

14. జయక్‌వాడి ప్రాజెక్టు ఏ నదిపై ఉంది?
ఎ) గంగ బి) కావేరి సి) నర్మద డి) గోదావరి

15. విమాన పరిశ్రమలు లేని నగరం ఏది?
ఎ) బెంగళూరు బి) నాసిక్ సి) గ్వాలియర్ డి) కోరాపుట్

16. భారతదేశంలోని నేలలను వర్గీకరించిన సంస్థ ఏది?
ఎ) ICRISAT బి) ICAR సి) NRSA డి) ఏదీకాదు

17. భారతదేశం నుంచి ఎక్కువగా బాక్సైట్‌ను దిగుమతి చేసుకుంటున్న దేశం ఏది?
ఎ) కెనడా బి) అమెరికా సి) ఫ్రాన్స్ డి) యూఏఈ

18. కింది నదులను ఉత్తర దిశ నుంచి దక్షిణ దిశకు అమర్చండి.
1) కిషన్‌గంగా 2) గంగా 3) పెన్ గంగా 4) వెన్ గంగా
ఎ) 1, 2, 3, 4 బి) 1, 2, 4, 3 సి) 1, 3, 2, 4 డి) 1, 3, 4, 2

19. భారతదేశంలో ఏ ప్రాంతపు శిలలు అతి పురాతనమైనవి?
ఎ) ధార్వార్-కర్ణాటక బి) ఆరావళి-రాజస్థాన్
సి) వింధ్య-మధ్యప్రదేశ్ డి) శివాలిక్-పంజాబ్

20. సహ్యాద్రి పర్వతాలు వేటిలో భాగంగా ఏర్పడ్డాయి?
ఎ) హిమాలయాలు బి) తూర్పు కనుమలు సి) పశ్చిమ కనుమలు డి) ఆరావళి

21. భారతదేశంలో అటవీ నేలలకు గరిష్ఠ నష్టం దేని వల్ల జరుగుతోంది?
ఎ) వ్యవసాయం బి) పరిశ్రమలు సి) రవాణా డి) నదీలోయ ప్రాజెక్టులు

22. ఏ నదుల జన్మ స్థలంతో టిబెట్‌కు సంబంధం ఉంది?
ఎ) బ్రహ్మపుత్ర, గంగ, సట్లెజ్ బి) గంగ, సట్లెజ్, యమున
సి) బ్రహ్మపుత్ర, ఇండస్, సట్లెజ్ డి) చినాబ్, రావి, సట్లెజ్

23. కళ్యాణ్, సోనా, రిడ్లి, సొనారో 64 అనేవి...?
ఎ) మొక్కజొన్న రకాలు బి) సజ్జ రకాలు సి) వరి రకాలు డి) గోధుమ రకాలు

**24.** కర్కటరేఖ ఏ నదిని ఖండించదు?

ఎ) హుగ్లీ నది బి) మహానది సి) దామోదర్ నది డి) నర్మదా నది

**25.** ఉత్తర్ ప్రదేశ్‌లోని అల్యూమినియం పరిశ్రమ ఏది?

ఎ) HINDALCO బి) BALCO సి) NALCO డి) MALCO

**26.** దక్కన్ ఒడిస్సీ అనే రైలును ఏ పర్యటక శాఖ ఆ రాష్ట్రంలోని పర్యటక ప్రదేశాలను చూడటానికి ఏర్పాటు చేసింది?

ఎ) ఒడిశా బి) చత్తీస్‌గఢ్ సి) ఉత్తర్ ప్రదేశ్ డి) మహారాష్ట్ర

**27.** 'బరైల్ శ్రేణి' ఏ రాష్ట్రంలో ఉంది?

ఎ) అరుణాచల్‌ప్రదేశ్ బి) అసోం సి) నాగాలాండ్ డి) ఉత్తరాఖండ్

**28.** భారతదేశంతో పొడవైన సరిహద్దు ఉన్న రెండో దేశం ఏది?

ఎ) పాకిస్థాన్ బి) బంగ్లాదేశ్ సి) చైనా డి) నేపాల్

**29.** భారతదేశ సగటు వర్షపాత విలువ ఎంత?

ఎ) 105 మి.మీ. బి) 1050 మి.మీ. సి) 960 మి.మీ. డి) ఏదీకాదు

**30.** భారతదేశంలో ఎక్కువ శాతం కురిసే వర్షపాతం ఏ రకానికి చెందింది?

ఎ) చక్రవాతం బి) సంవహన సి) పర్వతీయ డి) టోర్నడో

**31.** గార్డెన్‌రీచ్ షిప్‌బిల్డర్స్ ఏ నగరంలో ఉంది?

ఎ) కొచ్చిన్ బి) చెన్నై సి) ముంబయి డి) కోల్‌కతా

**32.** కావేరి నది జన్మస్థలం ఏది?

ఎ) ముల్టాయ్ బి) బ్రహ్మగిరి కొండలు సి) అమర్ కంటక్ డి) వరాహగిరి కొండలు

**33.** మన దేశానికి తీరరేఖపై రక్షణాత్మక అధికారం ఎంత వరకు ఉంది?

ఎ) 200 నాటికల్ మైళ్లు బి) 12 నాటికల్ మైళ్లు

సి) 6100 కి.మీ. డి) 21 నాటికల్ మైళ్లు

**34.** $10^\circ$ ఛానెల్ ఏ ప్రాంతాలను కలుపుతుంది?

1) అండమాన్-నికోబార్ 2) లిటిల్ అండమాన్-నికోబార్ 3) గ్రేట్ అండమాన్-నికోబార్

ఎ) 1 మాత్రమే బి) 1, 2 సి) 2, 3 డి) 1, 3

**35.** గ్రీనిచ్‌లో సమయం ఉదయం 10 గంటలు అయితే భారతదేశంలో ఎంతవుతుంది?

ఎ) సాయంత్రం 3:30 బి) సాయంత్రం 2:30 సి) సాయంత్రం 4:30 డి) సాయంత్రం 5:30

**36.** భారతదేశంలో ఉత్తర-దక్షిణ కొనల మధ్య దూరం ఎంత?

ఎ) 2933 కి.మీ. బి) 3214 కి.మీ. సి) 2833 కి.మీ. డి) 3233 కి.మీ.

**37.** ప్రపంచంలో ఏ దేశంలో మైకా నిల్వలు ఎక్కువగా ఉన్నాయి?

ఎ) ఆస్ట్రేలియా బి) కెనడా సి) భారత్ డి) బంగ్లాదేశ్

**38.** దిల్వారా ఆలయం ఎక్కడ ఉంది?

ఎ) మౌంట్-అబు బి) ఔరంగాబాద్ సి) కశ్మీర్ డి) ముంబయి

**39.** విశాఖపట్నంలోని నౌకా నిర్మాణ కేంద్రాన్ని ఏమని పిలుస్తారు?

ఎ) హిందుస్తాన్ షిప్ బిల్డర్స్ బి) హిందుస్తాన్ షిప్‌యార్డ్

సి) ఇండియన్ షిప్‌యార్డ్ డి) ఈస్ట్-కోస్ట్ షిప్‌యార్డ్

**40.** భారతదేశంలో అతి పురాతనమైన బొగ్గు గని ఏది?

ఎ) ఝరియా బి) థాలిగంజ్ సి) రాణిగంజ్ డి) సింగ్భమ్

**41.** భారతదేశ విస్తీర్ణంలో ఆంధ్రప్రదేశ్ శాతం ఎంత?

ఎ) 2.4 బి) 3.4 సి) 4.9 డి) 5.4

**42.** భారతదేశంలో జీడిపప్పును అధికంగా పండించే రాష్ట్రం ఏది?

ఎ) అసోం బి) కేరళ సి) కర్ణాటక డి) ఆంధ్రప్రదేశ్

**43.** అరేబియా సముద్రపు మహారాణిగా పిలిచే నౌకాకేంద్రం ఏది?

ఎ) ముంబయి బి) కొచ్చి సి) మర్మగోవా డి) కాండ్లా

**44.** జాతీయ అటవీ విధానాన్ని ఎప్పుడు రూపొందించారు?

ఎ) 1988 బి) 1976 సి) 1972 డి) 2006

**45.** ఆంధ్రప్రదేశ్‌లో బాక్సైట్ నిల్వలు అధికంగా ఉన్న ప్రాంతం ఏది?

ఎ) విశాఖపట్నం బి) విజయవాడ సి) చిత్తూరు డి) అనంతపురం

**46.** ప్రపంచంలో వరిని అధికంగా పండించే దేశం ఏది?

ఎ) భారత్ బి) బంగ్లాదేశ్ సి) థాయ్‌లాండ్ డి) చైనా

**జవాబులు**

1-డి; 2-సి; 3-సి; 4-బి; 5-డి; 6-ఎ; 7-బి; 8-ఎ; 9-బి; 10-సి; 11-సి; 12-బి; 13-సి; 14-డి; 15-సి; 16-బి; 17-ఎ; 18-బి; 19-ఎ; 20-సి; 21-డి; 22-సి; 23-డి; 24-డి; 25-ఎ; 26-డి; 27-బి; 28-సి; 29-బి; 30-సి; 31-డి; 32-బి; 33-బి; 34-బి; 35-ఎ; 36-బి; 37-సి; 38-ఎ; 39-బి; 40-సి; 41-సి; 42-డి; 43-బి; 44-ఎ; 45-ఎ; 46-డి.

రచయిత: ***ఎల్. శివాజీ***

www.eenadupratibha.net